ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.09.10.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ ఈరోజు ముంబైలో సమావేశమౌతారు.
2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి మూడు రోజుల పాటు గుజరాత్ లో పర్యటిస్తారు.
3. కోర్టులు , ట్రిబ్యునళ్లలో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య అతిపెద్ద సవాలుగా మారిందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి. ఆర్. గవాయ్ అన్నారు.
4. ఐసిసి మహిళల ప్రపంచ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో నిన్న ఆస్ట్రేలియా , పాకిస్థాన్ ని ఓడించింది. ఈరోజు భారత్, దక్షిణాఫ్రికా జట్టుతో తలపడుతుంది.

**PM MODI - UK PM TALKS**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ ఈరోజు ముంబైలో సమావేశమై , చర్చలు జరుపుతారు. బ్రిటన్ ప్రధానమంత్రి మన దేశంలో రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం నిన్న ముంబై చేరుకున్నారు. కీర్ స్టార్మర్ తో పాటు బ్రిటన్ నుంచి వాణిజ్య ప్రతినిధి బృందం మన దేశానికి వచ్చింది. ఈ సందర్భంగా , ఇరువురు నేతలు 2035 దార్శనికతకు అనుగుణంగా భారత్-యూకే సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలోని వేర్వేరు అంశాలలో పురోగతిని సమీక్షిస్తారు. రెండు దేశాల మధ్య భవిష్యత్ ఆర్థిక భాగస్వామ్యానికి మూల

స్తంభంగా భారత్-యుకె సమగ్ర ఆర్థిక , వాణిజ్య ఒప్పందం ( CETA) అందించే అవకాశాలపై ఇరువురు నేతలు వ్యాపార, పరిశ్రమల నాయకులతో చర్చిస్తారు.

NSD

**PREZ VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము ఈరోజు నుండి మూడు రోజుల పాటు గుజరాత్ లో పర్యటిస్తారు. సోమనాథ్ ఆలయంలో రాష్ట్రపతి రేపు ప్రత్యేక పూజలు చేస్తారు. గిర్ జాతీయ ఉద్యాన వనాన్ని సందర్శించి, ససన్ గిర్ లోని స్థానిక గిరిజనులతో సంభాషిస్తారు. ఈనెల 11న రాష్ట్రపతి ద్వారక లోని ద్వారకాధీష్ ఆలయంలో కూడా పూజలు చేస్తారు. అనంతరం అహ్మదాబాద్‌లోని గుజరాత్ విద్యాపీఠం 71వ స్నాతకోత్సవంలో పాల్గొంటారు.

## NSD

**REV ADD EVE MUMBAI - PM VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రారంభించారు. దేశ విమానయాన మౌలిక సదుపాయాలలో ఇదొక మైలురాయిగా నిలుస్తుంది. 19 వేల 650 కోట్ల రూపాయల వ్యయంతో ఈ విమానాశ్రయాన్ని నిర్మించగా , ఈ ఏడాది డిసెంబర్ నుండి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ ... కొత్త విమానాశ్రయం వికసిత్ భారత్ దార్శనికతను ప్రతిబింబిస్తుందని దేశ పురోగతి, సంస్కృతి, సాంకేతిక సామర్థ్యాన్ని సూచిస్తుందని అన్నారు. రైతులు, మత్స్యకారులు తమ ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్లకు వేగంగా ఎగుమతి చేసేందుకు, పెట్టుబడులను ఆకర్షించేందుకు, ఉపాధిని సృష్టించేందుకు ఈ విమానాశ్రయం వారికి ప్రయోజనకారిగా ఉంటుందని అన్నారు.

## S/B PM – MODI

అంతకుముందు, ప్రధానమంత్రి విమానాశ్రయ అధునాతన డిజైన్ , ప్రయాణీకుల సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం రాజ్‌భవన్‌ను సందర్శించగా , మహారాష్ట్ర గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ప్రధానమంత్రికి జ్ఞాపికను అందజేసి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ , ఉప ముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ లు కూడా ప్రధానమంత్రికి స్వాగతం పలికారు.

NSD

**INTERNATIONAL SOLAR ALLIANCE**

8వ అంతర్జాతీయ సౌర కూటమి సమావేశానికి భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు న్యూఢిల్లీలోని భారత మండపంలో ఈ సమావేశం జరుగుతుంది. ఈ సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ... భారత్ ప్రపంచంలోనే 3వ అతిపెద్ద సౌర ఉత్పత్తిదారుగా ఎదిగిందని, పునరుత్పాదక ఇంధన వృద్ధికి ప్రపంచంలో 2వ అతిపెద్ద మార్కెట్ అని అన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ యోజన కింద 20 లక్షలకు పైగా కుటుంబాలు ఇప్పటికే తమ ఇంటి పైకప్పులపై అమర్చిన సౌరఫలకాల ద్వారా సౌరశక్తి ప్రయోజనాన్ని పొందుతున్నాయని ప్రహ్లాద్ జోషి అన్నారు.

(బైట్ - ప్రహ్లాద్ జోషి)

NSD

**CJI- TAX TRIBUNAL**

కోర్టులు, ట్రిబ్యునళ్లలో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య అతిపెద్ద సవాలుగా మారిందని భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్ అన్నారు. 6 లక్షల 85 వేల కోట్ల విలువైన వివాదాలు, ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ ముందు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన 'ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ - పాత్ర, సవాళ్లు, పురోగతి' అనే సదస్సు లో ఆయన మాట్లాడారు. అయితే , గత ఐదేళ్లలో పెండింగ్‌లో ఉన్న కేసుల

సంఖ్యను 85 వేల నుంచి 24 వేలకి తగ్గించడం పట్ల ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ ను జస్టిస్ గవాయ్ ప్రశంసించారు.

NSD

**SHIVRAJ- NATIONAL CONCLAVE**

న్యూఢిల్లీలో జరిగిన 'వీవింగ్ ఇండియా టుగెదర్ ' అనే జాతీయ సదస్సులో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈశాన్య ప్రాంతాలకు చెందిన చేనేత కార్మికులు, చేతివృత్తుల వారితో సంభాషించి, వారి నైపుణ్యం, సాంస్కృతిక వారసత్వాన్ని కొనియాడారు. ఈ సదస్సు చేతివృత్తుల వారు తమ అనుభవాలు , సవాళ్లు, ఆకాంక్షలను వినిపించేందుకు ఒక వేదికను అందించిందని శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.

NSD

**SATCOM-SCINDIA**

న్యూఢిల్లీలో నిన్న జరిగిన ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2025లో కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంతరిక్ష నెట్‌వర్క్ ల కోసం శాట్‌కామ్ సదస్సును ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... శాటిలైట్ కమ్యూనికేషన్ దేశంలోని మారుమూల ప్రాంతాలకు డిజిటల్ సేవలను విస్తరిస్తుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో , భారత్ ప్రపంచ డిజిటల్ పరివర్తనలో ఒక మార్గదర్శిగా మారిందని , కేవలం 20 నెలల్లోనే 4 లక్షల 80 వేల 5G టవర్ల ద్వారా దేశ జనాభాలో 99.9 శాతం మందిని దగ్గర చేసిందని జ్యోతిరాదిత్య సింధియా పేర్కొన్నారు.

NSD

**EDUCATION MINISTRY-TOBACCO FREE CAMPAIGN**

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ - ఆరోగ్య , కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖతో కలిసి ఈరోజు పొగాకు రహిత యువత ప్రచారం 3.0 ను ప్రారంభి స్తుంది. ఈ ప్రచారం పొగాకు రహిత తరం అనే ప్రభుత్వ దార్శనికతను సాకారం చేసుకునే దిశగా ఒక కీలకమైన చర్య అని విద్యా

మంత్రిత్వ శాఖ తెలిపింది. పొగాకు వాడకాన్ని నిరోధించడం , మానేయాలనుకునే వారికి మద్దతునివ్వడం, పాఠశాలలు, ఉన్నత విద్యా సంస్థలలో ఆరోగ్యకర సంస్కృతిని ప్రోత్సహించడం, పిల్లలు, యువతకు సాధికారత కల్పించడం ఈ ప్రచార లక్ష్యమని ఆ శాఖ తెలిపింది. కాగా, ఈ ప్రచారం 60 రోజుల పాటు కొనసాగుతుంది.

NSD

**WOMEN'S WORLD CUP**

కొలంబోలోని ఆర్. ప్రేమదాస క్రికెట్ స్టేడియంలో నిన్న జరిగిన ఐసిసి మహిళల వన్డే క్రికెట్ ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియా 107 పరుగుల తేడాతో పాకిస్థాన్‌పై విజయం సాధించింది. 222 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో పాకిస్తాన్ 36.3 ఓవర్లలో 114 పరుగులు చేసింది. ముందుగా ఫీల్డింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. కాగా, ఈరోజు మధ్యాహ్నం మూడు గంటలకు విశాఖపట్నంలో జరిగే మ్యాచ్లో భారత్-దక్షిణాఫ్రికా జట్లు తలపడతాయి.

NSD

**IMD- WEATHER**

రాబోయే మూడు, నాలుగు రోజుల్లో దక్షిణ ద్వీపకల్ప భారతదేశంలో వర్షపాతం పెరిగే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం తెలిపింది. తమిళనాడు , కేరళ, కర్ణాటక, కోస్తాంధ్ర, యానం, రాయలసీమలలో రాబోయే రెండు, మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని సూచించింది. లక్షద్వీప్, కర్ణాటక తీర ప్రాంతాలలో ఈరోజు , రేపు ఉరుములు , ఈదురు గాలులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది. దేశంలోని తూర్పు , ఈశాన్య ప్రాంతాల్లో, ఒడిశా, పశ్చిమ బెంగాల్ , అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురాలలో రాబోయే రెండు, మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని కూడా వాతావరణ శాఖ తెలిపింది.

NSD

**SHUKLA** **MP-I** **09.10.2025**

**PM MODI - UK PM TALKS**

Prime Minister Narendra Modi and his UK counterpart Keir Starmer will hold talks in Mumbai today. The UK Prime Minister arrived in Mumbai yesterday on a two-day visit to India. Mr Starmer is accompanied by the largest-ever trade delegation from the UK.

During talks, the two Prime Ministers will take stock of progress in diverse aspects of the India-UK Comprehensive Strategic Partnership in line with 'Vision 2035'. The 'Vision 2035' is a focussed and time bound 10-year Roadmap of programmes and initiatives in key pillars of trade and investment, technology and innovation, defence and security, climate and energy, health, education and people to people relations. Both leaders will engage with businesses and industry leaders on opportunities presented by the India-UK Comprehensive Economic and Trade Agreement (CETA) as a central pillar of the future India-UK economic partnership. They will also exchange views on issues of regional and global importance. The two leaders will also engage with industry experts, policymakers and innovators.

Prime Minister Modi and Prime Minister Starmer will also participate in the 6th Global Fintech Fest in Mumbai today and deliver keynote addresses on the occasion. Global Fintech Fest 2025 brings together innovators, policymakers, central bankers, regulators, investors, academicians, and industry leaders from around the world. The conference's central theme, 'Empowering Finance for a Better World', highlights the convergence of technology and human insight in shaping an ethical and sustainable financial future.

**Agencies/MEA/DD News/0516**

**SHUKLA** **MP-I** **09.10.2025**

**PREZ VISIT**

President Droupadi Murmu will be on a three-day visit to Gujarat beginning today. She will perform Darshan and Aarti at Somnath Temple tomorrow. She will also visit the Gir National Park and interact with the members of the local tribal community at Sasan Gir. On Saturday, President Murmu will perform Darshan and Aarti at Dwarkadhish Temple at

Dwarka. She will also grace the 71st convocation ceremony of the Gujarat Vidyapith at Ahmedabad.

**CB/Suparna/0427**

**TRIPTI EP-I 08.10.2025**

**INTERNATIONAL SOLAR ALLIANCE**

India is set to host the 8th Session of the International Solar Alliance Assembly from 27th to 30th October at Bharat Mandapam in New Delhi. The event will bring the global community together to deepen cooperation and accelerate solar adoption for a brighter and sustainable future. Addressing a press conference in New Delhi, Minister of New and Renewable Energy Pralhad Joshi said that during the event, the member countries will review progress, address challenges, and align actions toward one vision - affordable solar energy for all. He said, India has achieved 50 per cent of its total installed electricity generation capacity from non-fossil fuel sources five years ago, ahead of its target. He said, India is the 3rd world largest Solar Producer and world 2nd largest market for renewable energy growth. Mr Joshi said that more than 20 lakh households have already been benefiting from solar power on their rooftop under the PM Surya Ghar Muft Yojana.

**(Byte - Pralhad Joshi)**

Talking to Akashvani News, Director General, International Solar Alliance Ashish Khanna said that 124 countries will participate in the event and over 40 Ministers from across the country will attend the session. He said, the Solar Alliance will take forward the vision of Prime Minister Narendra Modi of harnessing the power of solar energy.

**(Byte - Ashish Khanna)**

The International Solar Alliance is an international organisation with 124 Member and Signatory countries. It works with governments to improve energy access and security worldwide and promote solar power as a sustainable transition to a carbon-neutral future. It also promotes the use of solar energy in the agriculture, health, transport, and power generation sectors.

<><> DIPENDRA/RAHISUDDIEN/1918

**SHUKLA::ANJALI MP-I 09.10.2025**

**EDUCATION MINISTRY-TOBACCO FREE CAMPAIGN**

The Ministry of Education, in joint collaboration with the Ministry of

Health & Family Welfare, will launch the Tobacco Free Youth Campaign 3.0 today. The Ministry of Education said that this national campaign will mark a significant step towards realizing the government's vision of a tobacco-free generation. More from our correspondent:

**VC-SHIVANG**

***This 60-day national campaign seeks to educate and empower children and youth to prevent the initiation of tobacco use, support those who wish to quit, and promote a strong culture of health and wellness across schools and institutes of higher education. The Global Youth Tobacco Survey 2019, reported that 8.4 percent of students aged between 13 to 15 years currently use tobacco products, with an average initiation age of just 10 years. Recognizing the vulnerability of youth, the government has adopted a whole-of-government approach to address this issue through sustained awareness, prevention and enforcement measures. Under the campaign various activities will be organized including World No Tobacco Quiz and School Challenge on MyGov platform, counselling and support sessions for students to quit tobacco and other forms of substance abuse. Shivang Misra , Akashavni News, Delhi.***

**SHIVANG/ANAND/ 0343 HRS**

**SHUKLA MP-I 09.10.2025**

**CJI-TAX TRIBUNAL**

Chief Justice of India, Justice B R Gavai praised the Income Tax Appellate Tribunal (ITAT) for its significant contribution to the justice delivery system while urging renewed focus on structural and procedural improvements to meet contemporary challenges. Addressing a symposium on Income Tax Appellate Tribunal, Role, Challenges, and Way Forward in New Delhi, Justice Gavai appreciated ITAT for bringing down the pendency of cases from 85 thousand to 24 thousand in the last five years. He added that when courts and tribunals provide reasonable and consistent reasons and predictable decisions, the law evolves into a suitable framework enabling citizens to confidently exercise their rights and fulfill their duties. Justice Gavai also noted that inconsistent or contradictory rulings can weaken the authority of the legal system and hinder the effective

administration of justice, particularly in technical and highly specialized domains such as income tax. However, the Chief Justice further said the disputes pertaining to whopping 6.85 lakh crore rupees are still pending considerations before the Income Tax Appellate Tribunal.

**BYTE-B R GAVAI**

https://x.com/ians_india/status/1975982641284350206?t=7lJH1Wk4Yx40FmXs9kR3SQ&s=19

Speaking on the occasion, Union Law and Justice Minister Arjun Ram Meghwal said that the central government is constantly striving to strengthen the role of the Income Tax Appellate Tribunal and to make the justice system more transparent, effective, and people oriented.

**BYTE-ARJUN RAM MEGHWAL**

CB/**SAKLEN/0356**

**SHUKLA MP-I 09.10.2025**

**SHIVRAJ- NATIONAL CONCLAVE**

Minister of Agriculture and Farmers Welfare Shivraj Singh Chouhan interacted with weavers and artisans from northeast at National Conclave on Weaving India Together in New Delhi yesterday. During the interaction, the Minister applauded Northeastern craftsmanship and cultural heritage. The programme provided a platform for artisans to voice their experiences, challenges and aspirations. The event also underscored the vision of Vocal for Local and Aatmanirbhar Bharat through inclusive development of rural artisans.

**CB/SHIVANG/DRISHTI/0352 HRS**

**SHUKLA MP-I 09.10.2025**

**SATCOM-SCINDIA**

Union Minister for Communications, Jyotiraditya Scindia inaugurated the Satcom Summit on Space Networks for Universal Connectivity at the India Mobile Congress 2025 in New Delhi yesterday. Addressing the gathering, the Minister said that satellite communication will now extend the promise of digital inclusion to the remotest corners of the nation. He highlighted that under the visionary leadership of the Prime Minister Narendra Modi, India has become a pace-setter in global digital

transformation, connecting 99.9 percent of India's population through 4.8 lakh 5G towers in just 20 months. The Minister further informed that through the Digital Bharat Nidhi and Universal Service Obligation Fund, the Government has undertaken the mission to connect 38 thousand 260 remote villages located in challenging terrains with a total investment of 40 thousand crore rupees. Out of them, nearly 29 thousand villages have already been connected.

**CB/SHIVANG/ADITYA/ANAND/0350 HRS**

**SHUKLA MP-II 09.10.2025**

**WOMEN'S WORLD CUP**

In the ICC Women's ODI Cricket World Cup, Australia defeated Pakistan by 107 runs at the R. Premadasa Stadium in Colombo yesterday evening. Pakistan scored 114 runs in 36.3 overs against the target of 222 runs set by Australia. Earlier, sent to field, Australia scored 221 runs in stipulated 50 overs losing 9 wickets. Beth Mooney was declared the player of the match. Mooney played an excellent innings and scored her first World Cup century. Their strong batting helped Australia reach a solid total of 221 for 9 in 50 overs. Today, India will take on South Africa in Visakhapatnam at 3 pm.

**CB/SJA/NET/0405**

**SHUKLA MP-I 09.10.2025**

**IMD - WEATHER**

India Meteorological Department (IMD) has forecast rainfall activity to likely increase over South Peninsular India for the next 3 to 4 days. According to the IMD, heavy rainfall will prevail over Tamil Nadu, Kerala, Mahe, South Interior Karnataka, Coastal Andhra Pradesh, Yanam and Rayalaseema during the next the 2 to 3 days. Meanwhile, thunderstorm with gusty wind will likely be over Lakshadweep and Coastal Karnataka today and tomorrow. Over Eastern and Northeastern part of the country, heavy rainfall conditions will continue over parts of Odisha, Gangetic West Bengal, Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram and Tripura during the next 2 to 3 days.

**ADARSH/0621**